కొత్త ప్రభుత్వంపై కర్షకుల ఆశలు


ప్రాణహిత వరదలతో తలాయి గ్రామ శివారులోని పంట పొలంలోకి చేరిన నీరు (ఫైల్)

- ఏటా ప్రాణహిత వరదలతో నీట మునుగుతున్న పంటలు
- సర్వేలతోనే సరిపెడుతున్న అధికారులు
- ఏళ్లుగా పరిహారానికి నోచుకోని వైనం

బెజ్జూర్: ఆరుగాలం కష్టపడి రైతన్నలు పండిస్తున్న పంటలు ఏటా ప్రాణహిత వరదల కారణంగా నీట మునుగుతున్నాయి. దీంతో ప్రాణహిత నదీ తీర ప్రాంత రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయి. నాలుగైదేళ్లుగా పంటలు నష్టపోయి రైతులు అప్పుల్లో కూరుకుపోతుంటే అధికారులు మాత్రం సర్వేలతోనే సరిపెడుతున్నారు. ట్బుజిల్లా వ్యాప్తంగా ఎన్ని ఎకరాల్లో పంట నష్టం జరిగిందనే వివరాలను సేకరించినప్పటికీ ఇంతవరకు ఏ ఒక్కరైతుకు పరిహారం అందిన దాఖలాలు లేవు. భారీ వర్షాలు, వరదల కారణంగా చేతికొచ్చిన పంటలు కోల్పోయి, చేసిన అప్పులు తీర్చేదెలా అని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

ఏళ్లుగా ఎదురుచూపులు..

నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు కోటి ఆశలు పెట్టుకున్నారు. గతంలో ప్రాణహిత వరదల కారణంగా పంటలు నష్టపోయిన రైతులు నష్టపరిహారం కోసం ఏళ్లుగా ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొంది. గత ప్రభుత్వం పరిహారం డబ్బులు రైతులకు చెల్లించకపోవడంతో వారు అప్పుల పాలవుతున్నారు. ఏటా వరదలతో పంటలు దెబ్బతినడంతో ఆర్థికంగా కుంగిపోతున్నారు. ఈ క్రమంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

అందని పరిహారం..

జిల్లాలో ఏటా వరదల కారణంగా పంటలు నీటి పాలవుతున్నాయి. వ్యవసాయ పొలాల్లో రోజుల తరబడి వరద నీరు నిల్వ ఉన్న కారణంగా పంటలు చేతికి అందకుండాపోయాయి. దీంతో కనీసం సాగు కోసం చేసిన అప్పులు తీర్చలేని పరిస్థితుల్లో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టం సర్వే నిర్వహిస్తున్నప్పటికీ కొన్నేళ్లుగా నష్టపరిహారం అందించకపోవడంపై రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. బెజ్జూర్ మండలంలోని తలాయి, సోమిని, తిక్కపల్లి, భీమారం, పాపన్‌పేట్, నాగవెల్లి, మోగవెల్లి, సుశ్మీర్, ఇప్పలగూడ తదితర ప్రాంతాల్లోని వందల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఈ ప్రభుత్వమైనా రైతులపై కనికరించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఏళ్లుగా పరిహారం అందడం లేదు



ప్రాణహిత నది వరదల కారణంగా ఏటా పంటలు మునిగిపోయి నష్టపోవాల్సి వస్తోంది. ఏళ్లుగా నష్టపరిహారం అందించడం లేదు. దీంతో అప్పులు చేసి పంటలు సాగు చేయాల్సిన పరిస్థితి ఉంది. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం రైతుల గోడును పట్టించుకోవాలి.

– నైతం బాపు, తలాయి, మం.బెజ్జూర్

ఏటా అప్పులపాలవుతున్నాం..



భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రతి సంవత్సరం పంటలు నష్టపోతూనే ఉన్నాం. పెట్టుబడి కోసం వేల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. పంటలు దెబ్బతినడంతో అప్పుల పాలవుతున్నాం. దీంతో వ్యవసాయం భారంగా మారుతోంది. ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలి.

– పానెం రాములు, తలాయి, మం.బెజ్జూర్

ఘనంగా స్వామి వివేకానంద జయంతి

కెరమెరి: స్వామి వివేకానందుడు అందరికి ఆదర్శ ప్రాయుడని వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాం అన్నారు. శుక్రవారం మండలంలోని గోయగాం గ్రంథాలయంలో స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. అనంతరం గ్రంథాలయం అభివృద్ధి కోసం ఆయన రూ.5000లు అందజేశారు. సర్పంచ్ రజిత, ఆదే శంకర్, ఆదే లక్ష్మణ్, ఆదే నానాజి, సిందే శుభం, వాడై విజయ్, ఆదే చంద్రశేఖర్, సొనులే ప్రశాంత్, తదితరులు ఉన్నారు.

పెంచికల్‌పేట్: మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ ఆవరణలో బీజేపీ మండల అధ్యక్షుడు జునుగరి మధుకర్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి వివేకానంద, రాజమాత జిజాబాయి జయంతి నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు నగేశ్, భాస్కర్, మహేశ్, శంకర్, కాంతారావు, బాపూజీ, పెద్ది సంతోష్, పాలె సంతోష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్అర్బన్: ప్రపంచ వ్యాప్తంగా యువశక్తికి వివేకానందుడు స్ఫూర్తి ప్రదాత అని ఆసిఫాబాద్ వివేకానంద సేవా సమితి ప్రతినిధులు బోనగిరి సతీశ్‌బాబు, బండి శ్రీనివాస్, వేణుగోపాల్, కోటేశ్వర్‌రావ్, చరణ్‌సింగ్‌లు కొనియాడారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వివేకానంద చౌక్ వద్ద వాసవీక్లబ్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దివ్యాంగులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. రవీందర్‌రెడ్డి, కోట వెంకన్న, మధునయ్య, శ్రీనివాస్, మధుకర్, వినేష్ పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో..

వివేకానంద జయంతి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జెడ్పీటీసీ నాగేశ్వర్‌రావ్ ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ అధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ భీమేష్, శ్రీనివాస్, తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

కౌటాల: మండల కేంద్రంలోని ఆరెకుల సంఘం భవనంలో శుక్రవారం రాజ్‌మాత జిజియాబాయి, స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించారు. సంఘం మండలాధ్యక్షుడు ధునుర్‌కార్ వసంత్‌రావు, సేవ సంస్థ అధ్యక్షుడు అనిల్, బీజేపీ మండలాధ్యక్షుడు వానుపటేల్, పాల్గొన్నారు.

ఎంతో స్ఫూర్తిదాయకం..

స్వామి వివేకానంద గొప్ప మహనీయుడని, భారత దేశ యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని ఫైనాన్స్ లిటరసీ సాగర్ కొనియాడారు. వివేకానంద 106వ జయంతి పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కౌశల్ కేంద్ర యోజన నైపుణ్య శిక్షణ కేంద్రంలో జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహించారు. వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐటీ ఫ్యాకల్టీ నితేష్, భీంరావ్, విద్యార్థులు పాల్గొన్నారు.

బెజ్జూర్: స్వామి వివేకానంద జయంతి వేడుకలు బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు రాజారాం, తిరుపతి, సంతోష్, రాకేష్, తిరుపతి, శ్యాంసుందర్, సునీల్, కలంగిరి, మల్లయ్య, సందీప్, శంకర్, మల్లేష్, మహేందర్, మహేశ్ పాల్గొన్నారు.

వాంకిడి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎస్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ సంపత్ కుమార్, ఎస్‌ఎస్‌ఎస్ పీవో చంద్రయ్య, సిబ్బంది పాల్గొన్నారు.


ఆసిఫాబాద్అర్బన్: వివేకానంద చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సభ్యులు


పెంచికల్‌పేట్: నివాళులర్పిస్తున్న నాయకులు


బెజ్జూర్: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు


కౌటాల:పూలమాలలు వేస్తున్న నాయకులు


కెరమెరి: పూజలు చేస్తున్న వైస్ ఎంపీపీ


ఆసిఫాబాద్అర్బన్: దుప్పట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

కిష్టాపూర్‌లో అక్షింతల శోభాయాత్ర


శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

రెబ్బెన: మండలంలోని కిష్టాపూర్‌లో శుక్రవారం అయోధ్య రాముడి అక్షింతల శోభాయాత్రను కనుల పండువగా నిర్వహించారు. ఈనెల 22న అయోధ్య రామజన్మ భూమిలో శ్రీ రాముడి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం జరిగే వరకు అక్షింతలను పూజ గదిలో భద్రపర్చుకోవాలని సర్పంచ్ జమున, ఎంపీటీసీ దుర్గం రాములు కోరారు. 22న ప్రతీ ఒక్కరు తమ ఇళ్ల ముందు దీపాలు వెలిగించి పూజలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జయ, వార్డు సభ్యులు మల్లారెడ్డి, భారతి, అల్లె గణేశ్ తేజస్వినీ, పుప్పిరెడ్డి మల్లారెడ్డి భారతి, జగదీశ్, శ్రీకాంత్, ఆలయ అర్చకులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

జైనూర్‌లో..

జైనూర్: మండల కేంద్రంలో శుక్రవారం రాములోరి అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించారు. ఆంజనేయ స్వామి ఆలయం నుంచి శోభాయాత్ర నిర్వహించారు. ఆలయ పూజారి కులకర్ణి పండిత్ మహారాజ్, సహకార సంఘం చైర్మన్ కొడప హన్నుపటేల్, కమిటీ సభ్యులు కేంద్రే ప్రకాశ్, ఉత్తం, గణేశ్, సాయి, సతీశ్, జైనూర్ సర్పంచ్ మెస్రం పార్వతీ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

రేపు ముగ్గుల పోటీలు

వాంకిడి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముగ్గుల పోటీల ప్రారంభోత్సవానికి డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, పార్టీ నాయకుడు శ్యాంనాయక్ రానున్నట్లు పేర్కొన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు గుర్నులె నారాయణ తదితరులు ఉన్నారు.

డైరీ ఆవిష్కరణ


డైరీ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హేమంత్ బోర్కడే

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ చాంబర్‌లో టీయూటీఎఫ్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను శుక్రవారం కలెక్టర్ హేమంత్ బోర్కడే సంఘం ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల సదాశివ్, కోశాధికారి కిల్లి వెంకట్రావు, కార్యదర్శులు రవీందర్, ప్రవీణ్, శ్రీనివాస్, సీహెచ్ రవీందర్, సంఘ నాయకులు ధన్‌రాజ్, ప్రకాశ్, శంకర్‌రావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు పోతురాజు దేవునికి మహాపూజ

కెరమెరి: మండలంలోని కొలాం కొలారి గ్రామంలో శనివారం రాత్రి 10 గంటలకు మహాపూజ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మడావి రాము, ఆత్రం శేఖర్, మడావి శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. కొలాం ఆదివాసీలు ఘనంగా నిర్వహించే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు తరలివస్తారన్నారు. ఈ సందర్భంగా 14 నుంచి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 8341595817, 8688540830, 6300048900 లలో సంప్రదించాలన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

లింగాపూర్: సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఈనెల 14న గున్నూర్ బి గ్రామంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వివరాలకు 9398080431, 8639867868 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

క్రికెట్ పోటీలు

మండల కేంద్రంలో శ్రీజగదాంబదేవి మహాజాతర సందర్భంగా శనివారం నుంచి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జాతర కమిటీ సభ్యులు రాథోడ్ కిరణ్ నాయక్ తెలిపారు.

దుప్పట్లు పంపిణీ


దుప్పట్లు పంపిణీ చేస్తున్న మజారొద్దిన్

కెరమెరి: మండలంలోని చింతకర్ర గ్రామంలో శుక్రవారం మందమర్రికి చెందిన పంచముఖి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 100 మంది ఆదివాసీలకు కెరమెరి ఫారెస్ట్ రేంజ్ అధికారి (ఎఫ్‌ఆర్‌వో) మజారొద్దిన్ దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఆదివాసీలకు సేవా చేయాలనే దక్పథంతో దుప్పట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. అటవీ, వన్యప్రాణుల రక్షణ అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పంచముఖి సంస్థ అధ్యక్షుడు కృష్ణ, చైతన్య, నరసింహ శాస్త్రి, అజయ్ తదితరులు ఉన్నారు.

జగదాంబదేవి జాతర ప్రారంభం


జాతర ప్రారంభిస్తున్న ఆలయ పూజారి మంగులాల్

లింగాపూర్: మండల కేంద్రంలో శుక్రవారం ప్రారంభమైన జగదాంబదేవి జాతర పూజా కార్యక్రమాన్ని గ్రామస్తులు వైభవంగా ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ నాయక్ కిరణ్ రాథోడ్ మాట్లాడుతూ జగదాంబదేవి జాతర పూజను ఏటా నిర్వహిస్తున్నామన్నారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ పూజారి రాథోడ్ మంగులాల్, జాదవ్ రమేశ్, రాథోడ్ వినోద్, జాదవ్ గణపతి, జాదవ్ జాదు గ్రామస్తులు పాల్గొన్నారు.

చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

కాగజ్‌నగర్‌టౌన్: సీనియర్ సిటిజన్లు హక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ అన్నారు. శుక్రవారం సీనియర్ సిటిజన్ల కోసం చేసిన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కోరుతూ కాగజ్‌నగర్ ఆర్డీవో సురేశ్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకోవాలని, అది వారి బాధ్యత అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు నారాయణ, కలికోట రమణయ్య, ఎల్లాగౌడ్, ఏఎస్‌ఆర్ మూర్తి, వాహబ్, ప్రకాశ్, బంగారు బాబు, గంగాధర్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

కాగజ్‌నగర్‌టౌన్: జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా పద్మశాలీ యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేశారు. శుక్రవారం కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు.

నేటి నుంచి గోలేటిలో కబడ్డీ పోటీలు

రెబ్బెన: మండలంలోని గోలేటిలో శనివారం నుంచి గోలేటి గ్రామయూత్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు అరవింద్, సేవా నాయక్, పవన్, అర్జున్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 6304435581, 7569811711 నంబర్లలో సంప్రదించాలన్నారు.

దశల వారీగా నియోజకవర్గ అభివృద్ధి

- సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు


పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌బాబు

బెజ్జూర్: నియోజకవర్గంలో దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీశ్‌బాబు అన్నారు. మండలంలోని కుంటలమానెపల్లిలో కుమురం భీం స్మారక వాలీబాల్, కబడ్డీ పోటీలను ప్రారంభించడంతో పాటు నూతన గ్రామ పంచాయితీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో ఉన్న సమస్యలను లిఖితపూర్వకంగా తెలపాలన్నారు. గిరిజన మినీ క్రీడా స్టేడియం ఏర్పాటు కోసం గ్రామంలో స్థలం గుర్తించాలని పేర్కొన్నారు. అంతకుముందు గ్రామ సరిహద్దు నుంచి బాజా భజంత్రీలతో గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. సర్పంచ్ చాకటి విజయ్, ఉప సర్పంచ్ మోహన్, బీజేపీ మండల అధ్యక్షుడు ఉమ్మెర బాలకృష్ణ, శ్రావణ్ రావు, నాయకులు తిరుపతి, సంజీవ్, సంతోష్, బాపు, రాకేష్, శంకర్, రాజారాం, నారాయణ, భిక్షపతి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే హరీశ్‌బాబు అన్నారు. మండలంలోని తుమ్మలగూడలో శుక్రవారం నిర్వహించిన వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వికసిత్ భారత్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వ్యవసాయ డ్రోన్ల సహకారంతో పంటలపై క్రిమిసంహారక మందుల పిచికారీ విధానాన్ని అధికారులు గ్రామస్తులకు వివరించారు.

సద్గురు దేవానంద ఆశ్రమంలో పతాకావిష్కరణ


జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌బాబు

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలోని సర్‌సిల్క్‌లో గల సద్గురు దేవానంద ఆశ్రమంలో 24వ ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే హరీశ్‌బాబు శుక్రవారం పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనిషి జీవితంలో ఆధ్యాత్మికత చాలా అవసరమన్నారు. యువత ఆధ్యాత్మికత అలవర్చుకొని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం రామకృష్ణ వివేకానంద సెంటర్‌లో జరిగిన స్వామి వివేకానంద 162వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి


ప్రారంభిస్తున్న కనకయ్య

దహెగాం: మేదరి కులస్తులకు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మేదరి సంఘం జిల్లా అధ్యక్షుడు కనకయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వెదురు బొంగులతో తయారు చేసే వస్తువులపై డీఆర్‌డీఏ, మిధాని ట్రెనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో మేదరి కులస్తులకు శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నెల రోజుల పాటు వెదురు బొంగులతో తయారు చేసే వస్తువులపై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మేదరి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాల శ్రీనివాస్, కోశాధికారి దీకొండ సత్తయ్య, నాయకులు పోశన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జిజియాబాయి జయంతి


ఆసిఫాబాద్అర్బన్: నివాళులర్పిస్తున్న నాయకులు


సిర్పూర్ (టి)లో..

ఆసిఫాబాద్అర్బన్: ఛత్రపతి శివాజీ మహరాజ్ మాతృమూర్తి రాజమాత జిజియాబాయి 426వ జయంతిని శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిజియాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు జైరాం, గోపాల్, తిరుపతి, అన్నారావ్, సంతోష్, మారుతి, శంకర్, ప్రశాంత్, శ్యాంరావ్ పాల్గొన్నారు.

సిర్పూర్(టి): మండల ఆరె కుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో రాజమాత జిజియాబాయి (426)వ జయంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక ఛత్రపతి శివాజి జెండా వద్ద జిజియాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జెడ్పీటీసీ నీరటి రేఖ, ఉప సర్పంచ్ తోట మహేశ్, ఆరె కుల సంఘం గౌరవ అధ్యక్షుడు ఎల్ములే శంకర్, అధ్యక్షుడు చన్కపురే శంకర్, నాయకులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌రూరల్: జీజీయాబాయి సేవలు మరువలేనివని ఆరె కుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బోట్టుపల్లి జయరాం అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఛత్రపతి శివాజీ భవనంలో రాజమాత జీజీయాబాయి జయంతి నిర్వహించారు.

అనారోగ్యంతో హోంగార్డు మృతి


ఆర్థిక సాయం అందజేస్తున్న డీఎస్పీ

చింతలమానెపల్లి: మండలంలోని బాబాసాగర్ గ్రామానికి చెందిన హోంగార్డు అల్లూరి పోచం శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. కాగజ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న పోచం మృతి చెందడంతో డీఎస్పీ కరుణాకర్, సీఐ బుద్ధస్వామి, రిజర్వు ఇన్‌స్పెక్టర్ (హోంగార్డు) కిరణ్‌కుమార్‌లు పోచం కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయం కింద రూ.10 వేలు అందించారు. కౌటాల సీఐ సాదిక్‌పాషా వ్యక్తిగతంగా మరో రూ.10 వేలు అందించారు.

పశువుపై సేదతీరుతూ..


వానరులు చెట్లపై, ఇళ్లపై సేదతీరుతుంటాయి. కాని దహెగాం మండల కేంద్రంలో ఓ పిల్ల వానరం ఇలా పశువుపై సేద తీరుతూ కన్పించింది. సుమారు గంటకు పైగానే పశువుపై పడుకోగా పశువు, వానరం ఎంత అప్యాయంగా ఉన్నాయో అంటూ పలువురు సెల్‌ఫోన్‌లో ఫొటోలు, వీడియోలు తీశారు. – దహెగాం